రేపు యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

స్థానిక ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్లో ఈనెల 26వ తేదీన ఆదివారం యుటిఎఫ్ తిరుపతి జిల్లా ప్రథమ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రకాష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రతినిధుల సభతో పాటు నివేదికలపై చర్చ, ఆమోదంకార్యక్రమాలు ఉంటాయన్నారు. అదేవిధంగా నూతన జిల్లా కమిటీకి ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులతోపాటు, అతిరథులు పాల్గొనే ఈ సమావేశానికి యుటిఎఫ్ నాయకులతో పాటు, ఉపాధ్యాయులు, సానుభూతిపరులు హాజరుకావాలని కోరారు.

- స్టిక్కర్ల పంపిణీకి రంగం సిద్ధం
- 'మా నమ్మకం నువ్వే జగన్' ప్రచారం
- ప్రతి ఇంటి తలుపూ తట్టనున్న 'సారథులు'
- ఎన్నికల కోడ్‌తో మార్చికి వాయిదా
- అధికార జిమ్మిక్కులపై ప్రతిపక్షాల మండిపాటు

గుమ్మం మీద.. బొమ్మ మారి..!

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార వైసీపీ సరికొత్త రాజకీయ పంథాతో ముందడుగు వేస్తోంది. ఎన్నికల కంటే ముందే ప్రజా నాడిని పసిగట్టి, వారి మద్దతును కూడగట్టేందుకు వ్యూహరచన చేస్తోంది. ప్రతి ఇంటిలో వైసీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఫొటో ఉండేలా పక్కా రాజకీయ ప్రచారపర్వానికి తెర తీస్తోంది. 'మా నమ్మకం నువ్వే జగన్ అంటూ ఇంటి గుమ్మాలకు స్టిక్కర్లు వేసేందుకు సిద్ధమవుతోంది. కొత్తగా ఆ పార్టీ నియమించిన గృహ సారథులు, సచివాలయల కన్వీనర్లు, గ్రామ, వార్డు వాలంటీర్లు తొందర్లోనే ప్రతి గుమ్మం తలుపు తట్టనున్నారు. ఈ నెల 20వ తేదీనుంచే ఈ స్టిక్కర్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కావాల్సి ఉండగా, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మార్చికి వాయిదా వేసినట్లు సమాచారం. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సుమారు వెయ్యి మంది గ్రామ, వార్డు వాలంటీర్లు, 2 వేల మంది గహ సారథులు, 200 మంది సచివాలయ కన్వీనర్లు " మా నమ్మకం నువ్వే జగన్" అంటూ ప్రజా మద్దతు కూడగట్టేందుకు కంకణం కట్టుకున్నారు. వారంతా ఇది వరకే తర్ఫీదు పొందిన సచివాలయ కన్వీనర్ ఇంచార్జ్ ల వద్ద శిక్షణ తీసుకున్నారు. బలవంతమేమీలేదంటూనే ప్రభుత్వ పథకాల లబ్ది పొందిన ప్రతి గుమ్మానికి మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లు అంటించునున్నట్లు సమాచారం. ఆ మేరకు మా నమ్మకం నువ్వే జగన్ కిట్లు సచివాలయ కన్వీనర్ల ఇంచార్జి ల వద్దకు చేరుకున్నట్లు తెలుస్తోంది.

ఆ కిట్‌లో ఏమేం ఉంటాయ్..!

ప్రతి నెలా 20వ తేదీ నుంచి 28వ తేదీ వరకు క్షేత్ర స్థాయిలో చేపట్టబోయే మా నమ్మకం నువ్వే

జగన్ కిట్ లో ఏముంటాయనేది ఓ సారి పరిశీలిద్దాం. ప్రతి జగనన్న కిట్ లో 200 ఇళ్లకు సరిపడా ప్రచార సామాగ్రి ఉంటుంది. గహ సారథులు ధరించేందుకు 5 బ్యాడ్జిలు, 3 బ్యాగులు, 200 కరపత్రాలు, 200 మొబైల్, గహ స్టిక్కర్లు ఉంటాయి. వాటితో పాటు పెన్నులు, ప్రజా మద్దతు కూడగట్టే 75(స్లిప్పులతో కూడిన) పుస్తకాలు ఉంటాయి.

స్టిక్కర్ల పంపిణీ ఇలా

ఇంటి యజమాని అనుమతితో ఈ స్టిక్కర్లు ప్రతి ఇంటికీ అంటించేలా కార్యాచరణను అధికార పార్టీ ప్రారంభించింది. అయితే, గ్రామం, వార్డుల్లో భిన్న రాజకీయ అభిప్రాయాలు కలిగిన కుటుంబాలు ఉంటాయి కాబట్టి దీన్ని దష్టిలో ఉంచుకుని వలంటీర్లను ముందు పెట్టనున్నారు. ప్రజలకు వలంటీర్ల ముఖాలు సుపరిచితం. అందువల్ల పార్టీ కార్యక ర్తతో పోల్చితే వలంటీర్లకు గ్రామం, వార్డుల్లో చొరవ ఎక్కువ. భిన్న రాజకీయాలతో ఉండే కుటుంబాల్లోకి చొచ్చుకువెళ్లగలిగే అవకాశం వారికి ఉంటుంది. దీంతో వలంటీర్ల సహకారంతో, గృహసారథుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా జయప్రదం చేయాలని ఆ పార్టీ ఇప్పటికే తన శ్రేణులకు ఆదేశాలిచ్చినట్లు సమాచారం. ఇది అనధికారిక కార్యక్రమమే అయినా సచివాలయ సిబ్బంది పరోక్షంగా సహకారమందించాల్సి ఉంటుంది.

రాజకీయ లబ్ది ఏంటి?

సంక్షేమ పథకాలతో దూసుకుపోతున్న అధికార పార్టీ అభివృద్ధి పనుల్లో మాత్రం వెనకబడిపోయిందన్న అపవాదు ఉంది. అయితే ప్రభుత్వం నుంచి ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్న పథకాలే తమను గెలిపిస్తాయి అన్న ధీమాలో వైసిపి ఉంది. పథకాలు పొందిన లబ్ధిదారులు ఓటు వేసినా తాము గెలిచిపోతామన్న ధీమా ఆ పార్టీ కార్యకర్తల్లోనూ ఉంది. ఈ క్రమంలో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ద్వారా ప్రజా మద్దతు కూడగట్టేలా జనాల్లోకి వెళితే ఎలా ఉంటుందో అన్నదే ముందస్తు ప్రణాళిక. అందుకోసం గ్రామ, వార్డుల్లో రోజూ తిరుగుతుండే వలంటీర్లను ముందు పెడితే జనం నాడి తెలిసిపోతుందని అంచనావేస్తున్నారు. గ్రామాల్లో గానీ, వార్డుల్లో గానీ ఎక్కడైనా స్టిక్కర్లు అంటించే క్రమంలో విముఖత చూపే వారు, సుముఖత చూపే వారు ఎంతమందో తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో గహ సారథులు, సచివాలయ కన్వీనర్లు నయానో, భయానో ప్రజా మద్దతు కూడ గట్టేందుకు, పార్టీ ప్రచారానికి ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. అయితే ఈ విధానమే తప్పనీ, ఏదైనా ప్రజా క్షేత్రంలో తేల్చుకోవాలనీ, అధికారాన్ని అడ్డుపెట్టుకుని దొడ్డి దారిన ప్రజా మద్దతు కూడగట్టడం సబబు కాదని ప్రతి పక్ష పార్టీలు మండిపడుతున్నాయి.

డ్రగ్స్‌రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం: కలెక్టర్

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ప్రజలందరూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని కలెక్టరు కె.వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని అవగాహన ర్యాలీని శుక్రవారం తిరుపతిలో నిర్వహించారు. జిల్లా ఎస్‌పి కార్యాలయం నుంచి బాలాజీ కాలనీ వరకు సాగిన ఈ ర్యాలీనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, వ్యక్తిగత ఆర్థిక వ్యవస్థపైన కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థపైన కూడా ప్రభావం చూపుతోందని అన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడ్డ వారిని గుర్తించి రిహబిటేషన్ సెంటర్లో చికిత్సను అందించి వారిని కాపాడాలన్నారు. ఇటీవల కాలంలో డ్రగ్స్ వినియోగం పెరిగిందన్నారు. జిల్లా ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ ఇటీవల కాలంలో ప్రపంచంతో పాటు అన్ని దేశాలలో పెనుభూతంగా మారిందన్నారు. చాలా మంది కార్మికులు, యువత డ్రగ్స్ వైపు మళ్లడం, వారి జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా మద్యం మత్తులో అవాంచనీయ సంఘటలనకు దారి తీస్తున్నారని తెలిపారు. మద్యం మత్తులో ఏమిచేస్తున్నారో తెలియక నిన్న నెల్లూరులో ఆరు సంవత్సరాల బాలిక ఘటన చూశామని గుర్తు చేశారు. తల్లిదండ్రులకు కూడా తమ పిల్లలపై నిరంతరం నిఘా ఉండాలని, చెడు దారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెబ్ అదనపు ఎస్‌పి రాజేంద్ర, జిల్లా అదనపు ఎస్‌పి వెంకటరావు, డాక్టరు స్వాతి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

27,28 తేదీల్లో తిరుపతిలో పారిశ్రామిక ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-తిరుపతిటౌన్

ఈ నెల 27,28 తేదీల్లో వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, పారిశ్రామిక ఎగ్జిబిషన్ రామే గెస్ట్ లైన్ డేస్ హెూటల్ నందు నిర్వహిస్తున్నట్లు భారత ప్రభుత్వ ఎం.ఎస్.ఎం.ఇ. మంత్రిత్వ శాఖ, విశాఖ పట్నం సహాయ సంచాలకులు జి.వి.ఆర్.నాయుడు ఒక ప్రకటన విడుదల చేసారు. ఆసక్తి గల యువత, ఔత్సాహికులు పాల్గొనాలని, ఇందులో వివిధ సూక్ష్మ, చిన్న , మధ్య , పెద్ద పరిశ్రమల వారు పాల్గొననున్నారని,ఉత్పత్తులను ప్రదర్శనలో వుంచడం, బయ్యర్ అండ్ సెల్లర్స్ మీట్ , ముఖాముఖి కార్యక్రమాలు ఒక వేదికగా ఉంటాయని వివరించారు

అట్టహాసంగా 'తిరుపతి పుట్టినరోజు'

ఘనంగా 893వ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుమల శ్రీవారి పాదాల చెంత వెలిసిన తిరుపతి 893వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జి.కార్‌స్ట్రీట్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో ఎంఎల్‌ఏ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టువస్త్రాలను ఉరేగింపుగా తీసుకొచ్చి గోవిందరాజుస్వామికి సమర్పించారు. తర్వాత మాఢవీదుల్లో శోభాయాత్రను జియ్యర్‌స్వాములతో కలిసి ప్రారంభించారు. మంగళవాయిద్యాలు, భజన మండళ్ల కళా ప్రదర్శనలతో శోభయాత్ర సాగింది. చెక్క భజనలు, కోలాటాలు, కళాప్రదర్శనలు, పౌరాణిక వేషధారణలు ఆకట్టుకున్నాయి. దారిపొడవున మహిళలు పసుపుకుంకాలతో, కర్పూర హారతులతో, గుమ్మడికాయల దిష్టి తీస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ భూమన కరుణకార్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతి ఎంతో పవిత్రమైందన్నారు. గోవిందరాజుస్వామిని ముక్కోటి దేవతలు పూజిస్తారని, 1130 ఫిబ్రవరి 24న రామానుజుచార్యులు తిరుపతికి శంకుస్థాపన చేశారన్నారు. వ్యక్తులకు జన్మదిన వేడుకలు జరగడం పరిపాటే. కానీ ఒక ప్రాంతానికి జన్మదిన వేడుకలు జరగడం ప్రపంచంలో ఇదే మొదటిదని పేర్కొన్నారు. తిరుపతి ప్రాభవాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. టిటిడి, నగర పాలక సంస్థ సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయరు డాక్టరు శిరీషా, డిప్యూటీ మేయర్లు ముద్రనారాయణ, భూమన అభినయ్‌రెడ్డి పాల్గొన్నారు.

'విజయ' డయాగ్నోస్టిక్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

దేశంలో అత్యంత విశ్వసనీయ డయాగ్నోస్టిక్ సంస్థల్లో ఒకటైన విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ తన 125వ కేంద్రాన్ని తిరుపతిలో శుక్రవారం ప్రారంభించింది. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఆ కేంద్రం వద్ద విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ చైర్మన్ డాక్టరు సురేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ హెల్త్‌హబ్‌గా వెలుగొందుతున్న తిరుపతిలో తమ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రం 200 కిలోమీటర్ల పరిధిలోని స్థానికులు, పొరుగు జిల్లా నుంచి వచ్చే వారి వైద్య అవసరాలకు అనుగుణంగా సరసమైన ధరలకు వైద్యసేవలను అందిస్తుందన్నారు. 15వేల చదరపు అడుగుల భారీ పార్కింగ్ స్థలంలో, 200 మందికిపైగా సాంకేతిక నైపుణ్యం కల్గిన నిపుణులు ఉన్నారన్నారు. పరీక్ష నమూనాలను జాగ్రత్తగా సేకరించడం నుంచి సకాలంలో నివేదికలను అందించడం వరకు, దోషరహిత సేవను నిర్ధారించడానికి పూర్తి ప్రక్రియ స్వయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విస్తృత బోర్ 3టి ఎంఆర్ఐ, మల్టీ డైమెన్షనల్ సిటి, గామా కెమెరా, పూర్తి ఆటోమేటెడ్ ల్యాబ్, డిజిటల్ మామోగ్రఫీ వంటి అత్యాధునిక పరికరాలతో, ప్రాథమిక

రక్తపరీక్ష నుంచి పూర్తిస్థాయి రోగ నిర్ధారణ పరిశోధనలు, అరుదైన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష అందించబడతాయన్నారు. వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో ఇక్కడ వైద్యులు, సాంకేతిక నిపుణుల బృందం పని చేస్తారన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తిరుపతిలో అత్యంత నాణ్యమైన డయాగ్నోస్టిక్ సేవలు అవసరమని భావించామన్నారు. విజయ డయాగ్నోస్టిక్ గత 4 దశాబ్దాలుపైగా నమ్మకాన్ని కలిగి, నాణ్యత, విశ్వసనీయత, సమగ్రతకు ప్రసిద్ది చెందిందన్నారు. అందరికి అనుకూలమైన ధరలకు సేవలను అందించడమే తమ లక్ష్యమన్నారు. సిఈవో సుప్రితారెడ్డి మాట్లాడుతూ సంపూర్ణమైన రోగుల సంరక్షణను అందించడంలో తమ నిబద్ద దిశలో ఒక ముందడుగు వేస్తున్నామన్నారు. తిరుపతి చుట్టుపక్కల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'స్థానిక' ఎంఎల్‌సిగా సిపాయి సుబ్రమణ్యం ఏకగ్రీవం

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

'స్థానిక' సంస్థల ఎంఎల్‌సి అభ్యర్థి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ఏకగ్రీవం అయినట్లే. స్థానిక సంస్థల ఎంఎల్‌సి స్థానానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థిగా తిరుపతికి చెందిన ప్రముఖ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం 23వ తేది గురువారం నాలుగు సెట్ల నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్ ఎదుట దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా తెలుగుదేశం మద్దతుతో చొక్కా ధనంజేయులు రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎంఎల్‌సి స్థానాలకు దాఖలు చేసిన నామినేషన్లను శుక్రవారం ఎన్నికల పరిశీలకుల సమక్షంలో రిటర్నింగ్ అధికారి పరిశీలించారు. సిపాయి సుబ్రమణ్యం నామినేషన్‌్లు ఆమోదించగా, ధనంజేయులు వేసిన రెండు సెట్ల నామినేషన్ పత్రాల్లో నిబంధనలు అనుసరించి అభ్యర్థి నిర్ధారణకు జతచేయాల్సిన దస్తావేజులు నిర్ణీత సమయం లోపు దాఖలు చేయని కారణంగా ధజంజేయులు నామినేషన్ పత్రాలు తిరస్కరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎంఎల్‌సి స్థానానికి సిపాయి సుబ్రమణ్యం మాత్రమే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవమయ్యారు.

బ్యాంకర్లు వందశాతం రుణాలను అందించాలి : జె.సి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

ఈ ఏడాది జిల్లా వార్షిక రుణ ప్రణాళిక మేరకు వివిధ రంగాలలో వంద శాతం రుణాలను బ్యాంకర్లు తప్పనిసరి మంజూరు చేయాలని జె.సి. డి.కె.బాలాజీ సూచించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా సంప్రదింపుల కమిటీ (డి.సి.సి) త్రైమాసిక సమీక్ష సమావేశం చైర్మన్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ లీడ్ బ్యాంక్ కన్వీనర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో జిల్లా అధికారులతో, ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకర్లతో వార్షిక రుణ ప్రణాళిక అమలుపై సమీక్ష నిర్వహించారు. జె.సి. మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలలో రుణాల మంజూరు త్రైమాసానికి 131 శాతంగా ఉందని అభినందించదగ్గ విషయమని అన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ లకు సంబంధించి బ్యాంకర్లు దష్టి పెట్టాలని 44 బ్రాంచ్ లు ఉన్న కెనరా బ్యాంకు 32 శాతం, 13 బ్రాంచ్ లు ఉన్న ఐ.ఓ.బి. 13 శాతం మంజూరు చేశారని మార్చి 2023 ఆఖరుకు వంద శాతం పూర్తి చేయాలని అన్నారు. విద్యా రుణాలకు సంబంధించి జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ బ్యాంకులు కలిపి 57 శాతం మాత్రమే మంజూరు చేశారని తెలిపారు. పి.ఎం. స్వానిధి, ఫిష్ ఆంధ్ర పథకాలకు రుణాల మంజూరు చేయాలని అన్నారు. ప్రధానంగా గూడూరు వద్ద టిడ్కో గహాల రుణాలకు సంబంధించి ఎస్.బి.ఐ. నందు 44, బి.ఓ.బి. నందు 25 పెండింగ్ దరఖాస్తులు ఉన్నాయని ఇవి స్థిరాస్తులు మీ వద్ద

ఉంచుతారు కావున త్వరగా మంజూరు చేయాలని సూచించారు. పాడి పశువులకు, డెయిరీ, ఫుడ్ ప్రాడక్ట్ లకు సంబంధించి రుణాల మంజూరుకు సహకారం అందించాలని ఈ పథకాలు కూడా పి.ఎం. స్వానిధి కిందికి వస్తుందని అన్నారు. జిల్లా ఎస్.పి. వారి ఆదేశాలతో సంబందిత సైబర్ క్రైం బ్రాంచ్ అధికారులు వివరిస్తూ జిల్లాలో 628 కేసులు నమోదు అయ్యాయని, దాదాపు రూ.29 కోట్ల రూపాయలు బ్యాంకుల వద్ద ఫ్రీజింగ్ చేశామని, వాటికి సంబంధించి మీ పరిధిలో బాధితులకు త్వరగా రీయింబర్స్ మెంట్ జరిగేలా పోలీస్ అధికారులకు సహకారం అందించాలన్నారు. ఈ సమీక్షలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆర్.సుభాష్, ఆర్.బి.ఐ. ప్రతినిధి పూర్ణిమ, యూనియన్ బ్యాంక్ ఆర్.ఎం. జి.రాం ప్రసాద్, ఇండియన్ బ్యాంక్ డి.జి.ఎం. అరుణ, నాబార్డ్ డి.డి.ఎం. సునీల్ పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కోనశశిధర్

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

ప్రకాశం - నెల్లూరు - చిత్తూరు ఉపాధ్యాయుల ,పట్టభద్రుల నియోజక వర్గాల ఎం ఎల్ సి ఎన్నికల పరిశీలకులు కోన శశిధర్, ఎస్.హెచ్. భాస్కర్ కాటమనేని వారు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి, జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి తో కలెక్టర్ ఛాంబర్లో శుక్రవారం మధ్యాహ్నం సమావేశమయ్యారు. ఎం ఎల్ సి ఎన్నికల సన్నద్ధత పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ప్రకాశం- నెల్లూరు - చిత్తూరు పట్టభద్రుల నియోజక వర్గ ఎం ఎల్ సి కు సంబంధించి అనుబంధ పోలింగ్ కేంద్రాలతో కలిపి 101 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 23 న ప్రచురించిన ఓటర్ల జాబితా మేరకు 86941 ఓటర్లు ఉన్నారని, ప్రకాశం - నెల్లూరు - చిత్తూరు ఉపాధ్యాయ నియోజక వర్గాల కు సంబంధించి 37 పోలింగ్ కేంద్రాలు ఓటర్లు 6132 ఉన్నారని అన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు 7 ఫ్లయింగ్ స్క్వాడ్ టీం లు ఏర్పాటు చేసి పర్యవేక్షణకు చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్లో పరిధిలో 23 సెక్టార్లు ఏర్పాటు చేసి రూట్ ఆఫీసర్లను నియమించి 140 పోలింగ్ కేంద్రాలకు అనుసంధానం చేశామని అన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల ఫిర్యాదుల నంబర్ 9391923114

చిత్తూరు : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రకాశం - నెల్లూరు - చిత్తూరు నియోజకవర్గ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల పరిశీలకులుగా కోన శశిధర్ బాధ్యతలను స్వీకరించారు. ఎన్నికల నిర్వహణలో సమస్యలు, ఫిర్యాదులు ఉంటే 9391923114 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చని, మెసేజ్ పంపినా స్పందిస్తామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రానికి కోతలు.. అదానీకి రాయితీలు

కేంద్ర బడ్జెట్ తీరుపై సిపిఎం నిరసన

ప్రజాశక్తి - రేణిగుంట

కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివద్ధికి నిధులు కోత విధించడం... మోడి సన్నిహితుడైన అదానికి రాయితీలు కల్పించడం... ప్రజలపై పన్నుల భారాలు వేయడాన్ని నిరసిస్తూ.. రేణిగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. సిపిఎం నాయకులు వెంకటరమణ, శివానందం, నరసింహారెడ్డి, సెల్వరాజ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కు, రైల్వే, ఎయిర్‌పోర్టు, వాడరేవులు, గనులు, బ్యాంకులను, ప్రభుత్వ సంస్థల ఆస్తులను కార్పొరేట్ సంస్థలైన ఆదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రాజెక్టులకు, వ్యవసాయానికి, విద్య వైద్య రంగాలకు నిధులు కేటాయించకుండా కోత విధించిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా ఆంధ్రా ప్రజలకు ద్రోహం చేసిన బిజెపి ప్రభుత్వాన్ని వైసిపి, టిడిపి, జనసేన పార్టీ నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదని విమర్శించారు. రాష్ట్రానికి న్యాయం జరిగేంత వరకూ సిపిఎం పోరాడుతుందన్నారు. దిలీప్ భాషా, సత్య శ్రీ, ఈశ్వరి, లక్ష్మీ, కష్ణ, పద్మమ్మ, కిషోర్, నరసింహారెడ్డి, సెల్వరాజ్, శివానందం, వెంకటరమణ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తాం

- 2024లో చంద్రబాబునాయుడే సిఎం
- 'యువత'తో నారా లోకేష్ ముఖాముఖి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వైసీపీ హయాంలో మన రాష్ట్రం నుంచి తరలిపోయిన పరిశ్రమలను వెనక్కి తీసుకొస్తామని, నిరుద్యోగులు వలస పోకుండా ఉపాధి చూపిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఆంధ్ర రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. శుక్రవారం రేణిగుంట- తిరుపతి మార్గంలోని అంకుర ఆసుపత్రి సమీపంలో యువతీ యువకులతో నారా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. వారు అడిగిన ప్రశ్నలకు నారా లోకేష్ సమాధానం ఇస్తూ టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా నెంబర్ వన్ స్థానంలో నిలబెడతామని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే కాకుండా కొత్త పరిశ్రమలు తీసుకొస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 15 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని గుర్తు చేశారు. రద్దు చేసిన అన్న క్యాంటీన్లు 100 రోజుల్లో తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు విద్యాదీవెన, వసతి దీవెన కాకుండా వారి చదువుకు సరిపోయేంత స్కాలర్‌షిప్ ఇస్తామన్నారు. నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు



ఉపాధి కోసం వెళ్లకుండా ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క పరిశ్రమను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయని గుర్తు చేశారు అందులో రిలయన్స్, అమర్ రాజా కంపెనీ ఇతర సెల్ కంపెనీలు వెళ్లిపోయాయని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వస్తే ఇతర రాష్ట్రానికి వెళ్లిపోయిన పరిశ్రమలను మన రాష్ట్రానికి తీసుకొస్తామన్నారు.

శెట్టిపల్లి భూసమస్య పరిష్కరిస్తాం

టిడిపి అధికారంలో వచ్చిన వెంటనే శెట్టిపల్లి భూసమస్య పరిష్కరం చేస్తామని ఆపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తెలిపారు. శుక్రవారం తిరుపతిలోని అంకుర ఆసుపత్రి సభలో బాదితులు కలిశారు. శెట్టిపల్లి సమస్యపై తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ , తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా లోకేష్‌కు అర్జీ ఇచ్చారు. శెట్టిపల్లి బాధితుడు కంచి రాజేంద్ర మాట్లాడుతూ 250 మంది రైతులు, 3000 మంది ఇండ్ల స్థలాల వారు ఉన్నామని, ప్రభుత్వం రిజిస్ట్రేషన్ నిలుపుదల చేయగా ఎన్నో పర్యాయాలు కలిసిన పిమ్మట శాశ్వత పరిష్కారం కొరకు తమ భూములు స్థలాలను ల్యాండ్ పూలింగ్ చేసిందన్నారు. 2019, ఫిబ్రవరి 15న జీవో ఇచ్చి పనులు జరుగుతున్న సమయంలో ప్రభుత్వం మారి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అప్పటినుంచి ఇప్పటివరకు వైసీపీ ఎమ్మెల్యేలను ఎన్నిసార్లు కలిసిన ఇది తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన జీవో అని, ఏదో ఒక్క కారణాలతో ఆలస్యం చేస్తున్నారే కానీ సమస్య పరిష్కరించలేదని తెలిపారు. 3000 మంది బాధితులు ఇంటి బాడుగుల కట్టలేక కుటుంబ పరిస్థితి సరిలేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బాధితులు కంచి రాజేంద్ర, దొరబాబు, చంద్రారెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, సూరి తదితరులు ఉన్నారు.

నిరుపేదల గొంతుక 'పీడీఎఫ్'

జిల్లావ్యాప్తంగా ప్రజాసంఘాల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - క్యాంపస్, యంత్రాంగం

తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు బాబు రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి విజయం కోసం టిటిడి విద్యాసంస్థలు, ప్రైవేట్ విద్యా సంస్థలలో విస్తత ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ షేక్ షాబ్జీ విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. జయచంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాధవకష్ణ, టిటిడి యూనియన్ నాయకులు మోహన మూర్తి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బండి మధు, ఐద్వా జిల్లా కార్యదర్శి డాక్టర్ పి.సాయిలక్ష్మి పాల్గొన్నారు. **గూడూరులో..** మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి, పొక్కిరెడ్డి బాబురెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జోగి శివకుమార్, అడపాల ప్రసాద్, కె.సురేష్, బివి రమణయ్య విస్తృత ప్రచారం నిర్వహించారు. **పుత్తూరు టౌన్ :** సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, జూనియర్ కాలేజీ, ఎల్ఐసి, బ్యాంక్‌లలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నాయకులు ఆర్.వెంకటేష్, లక్ష్మణ్‌కుమార్, షణ్ముగం, దస్తగిరి పాల్గొన్నారు. **కోటలో..** సిఐటియు మండల కార్యదర్శి ఎం.హరనాథ్, కె.రమణయ్య ఆధ్వర్యంలో గ్రామాల్లో పట్టభద్రుల ఓటర్లను కలిసారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే పీడీఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కరపత్రాలతో ప్రచారం చేశారు.

అర్హులందరికీ భూపంపిణీ చేయాలి



ప్రజాశక్తి-ఓజిలి: అర్హులైన నిరుపేదలకు భూపంపిణీ చేయాలని సర్పంచ్ పిండుకూరు మౌనికరెడ్డి, వైసీపీ నాయకుడు పిండుకూరు మధుసూదన్‌రెడ్డి కోరుతూ శుక్రవారం తహశీల్దార్ లాజరస్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో త్వరలో చేపట్టబోయే భూ పంపిణీ కార్యక్రమంలో సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య సహకారంతో భూములు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలని కోరారు. మండల పరిధిలోని ముమ్మాయిపాళెం, మాచవరం పరిధిలోని సర్వేనెంబర్ 9,10 లో సుమారు13 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూముల్లో గత 30 సంవత్సరాలుగా13 మంది స్థానికులు వ్యవసాయం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. కొంతమంది నాయకులు ప్రభుత్వ భూములను దోచుకునేందుకు అనర్హులైన వారిని అడ్డుపెట్టుకొని రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతూ అధికారులను ప్రసన్నం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇకనైనా రెవెన్యూ అధికారులు స్పందించి పేదలకు భూ పంపిణీలో న్యాయం చేయాలని కోరారు.

న్యాయం కోసం తహశీల్దారుకు వినతి

ప్రజాశక్తి-ఓజిలి: తమ భూములకు హద్దులను ఏర్పాటు చేసి న్యాయం చేయాలని గడితోట పవన్‌కుమార్ శుక్రవారం తహశీల్దార్ లాజరస్‌కు వినతిపత్రం అందించాడు. మండలంలోని పెద్దపరియ గ్రామంలో సర్వేనెంబర్ 38 -9బి లో ఎకరా 29 సెంట్లు భూమిని తన తండ్రి గడితోట పోలయ్యకు ప్రభుత్వం అసైన్మెంట్ భూమిని కేటాయించిందని.. తల్లిదండ్రులు మతి చెందడంతో ఈ భూమి తనకు వారసత్వంగా సక్రమించిందన్నారు. భూమికి సంబంధించి హద్దులను ఏర్పాటు చేయాలని గత ఏడాది నవంబర్‌లో, ఈ ఏడాది జనవరిలో మరోసారి మీ సేవా కేంద్రంలో చలానా కట్టి రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తన భూమికి హద్దులు చూపితే పొలం సాగు చేసుకుంటానని.. సర్వేయర్లకు పలుమార్లు విన్నవించుకున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయాడు. దీనిపై తహశీల్దార్ స్పందిస్తూ సర్వేయర్, వీఆర్వోను పంపి భూ హద్దులను ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.

కోటలో పారిశుద్ధ్య పనులు ముమ్మరం

ప్రజాశక్తి -కోట : కోట పంచాయతీలో శుక్రవారం పారిశుద్ధ్య పనులను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ముమ్మరంగా చేపట్టారు. పట్టణంలోని గమళ్ళపాళెం, ఆకుతోట దిబ్బ, జయరామ నగర్ వీధుల్లో నిల్వ ఉన్న చెత్తాచెదారం తొలగించారు. దోమల నివారణకు మందు పిచికారీ చేయించారు. ఏఎన్ఎంలు ప్రత్యక్షంగా గ్రామాల్లోని ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

గైనకాలజిస్ట్‌గా డాక్టర్ రాజేశ్వరి బాధ్యతలు

ప్రజాశక్తి-సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో కొత్తగా గైనకాలజిస్ట్‌గా డాక్టర్ రాజేశ్వరిని నియమించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో డాక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. గత నాలుగు నెలలుగా గైనకాలజిస్ట్ వైద్యులు ఇక్కడ లేకపోవడంతో మహిళలకు సంబంధించిన పలు వ్యాధులు, గర్భిణులు, కాన్పులు చూడటం ఇబ్బందికరంగా ఉండేది. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రత్యేక శ్రద్ధతో వైద్య శాఖ అధికారులతో పలుమార్లు చర్చించి కొత్తగా డాక్టర్‌ను ఏర్పాటు చేయించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను వేగవంతం చేస్తామని..గర్భిణులకు అవసరమైన వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన చికిత్స అందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి అభివద్ధి సలహా మండల సభ్యులు గోవింద స్వామి, చిన్నబ్బ, వైద్యులు చంద్రన్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగులో అవకతవకలపై విచారణ

ప్రజాశక్తి-వాకాడు: మండలంలోని జెమిని కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని గంగనపాలెం గ్రామానికి చెందిన దుంపల సుమలత వీవోఏగా పని చేస్తూ తన భర్తతో కలిసి రూ.12.41 లక్షలు దోపిడీ చేశారని పొదుపు సభ్యుల నుంచి గురువారం వచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం ఏపీడీ ప్రభావతి విచారించారు. ఈ సందర్భంగా గంగన్నపాలెం, వాలిమేడు, నిడుగుర్తి గ్రామాలకు సంబంధించిన సీసీలను పలు అనుమానాలపై విచారించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ సీసీలు వీవోఏల విధులపై పర్యవేక్షణ సక్రమంగా నిర్వహించినట్టైతే పొదుపు నిధులు దుర్వినియోగం కాకుండా ఉంటాయన్నారు. అలాగే గంగనపాలెంకు చెందిన దుంపల సుమలత నుంచి రూ.12.41 లక్షలు మార్చి 14వ తేదీలోపు మొత్తం నగదును రికవరీ చేయాలని సూచించారు. లేనిపక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎల్ హెచ్.డి.పి.ఎం ఆదినారాయణ, డీపీఎం విజయకుమార్, ఏపీఎం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

హమీద్‌కు ఆటో కొనిచ్చిన నారా లోకేష్

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: నగరిలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వెళుతున్న ఆటోను పోలీసులు అడ్డగించి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. దీంతో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ యువగళం పాదయాత్రలోని నారా లోకేష్ దష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన లోకేష్ శుక్రవారం హమీద్‌కు కొత్త ఆటోను అందించారు. ఈ సందర్భంగా హమీద్‌తోపాటు కుటుంబ సభ్యులు నారా లోకేష్‌కు, గాలి భానుప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణతో మంచి దిగుబడులు

ప్రజాశక్తి-క్యాంపస్: ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం(అంగ్రూ), కేంద్ర చౌడు నేలల పరిశోధన సంస్థ(ఐకార్) సంయుక్త సహకారంతో తిరుపతిలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వేదికగా భారత తీర ప్రాంత వ్యవసాయ పరిశోధన సంఘం నిర్వహిస్తున్న 13 వార్షిక జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. 'కోస్తా ప్రాంతంలో వ్యవసాయ పర్యావరణ స్థితిస్థాపకత పెంపు' అనే అంశంపైన జరిగిన జాతీయ సదస్సులో దేశం నలుమూలల నుంచి వచ్చిన వ్యవసాయ, అనుబంధ రంగ నిపుణులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. కోస్తా ప్రాంతాలు మరియు ముంపునకు గురయ్యే ప్రాంతాలలో సమగ్ర నీటి యాజమాన్యం, పంటల సరళి, ఉద్యాన పంటలలో సమగ్ర సస్యరక్షణ, పంటల అభివద్ధిలో జన్యు విధానాలు, పంటలు ఉత్పాదకతపై జీవ జీవేతర పరిస్థితుల ప్రభావం, సహజ వనరుల యాజమాన్యం, కోస్తా సముద్ర తీర ప్రాంతాలలో జీవవైవిధ్యం, సాంఘిక ఆర్థిక బాధ్యతలపై సాంకేతికత ప్రభావం అనే అంశాలపై చర్చించారు. అనంతరం పశువైద్య విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ముగింపు సమావేశం నిర్వహించారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎల్.ప్రశాంతి అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశానికి భారత నూనెగింజల పరిశోధన సంస్థ సంచాలకులు డాక్టర్ ఆర్.కె.మాథూర్, కేంద్ర చౌడు నేలల పరిశోధన సంస్థ విశ్రాంత ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.వి.జి.కె.రావు, భారత తీర ప్రాంత వ్యవసాయ పరిశోధన సంఘం అధ్యక్షుడు డాక్టర్ బి.కె.బంధోపాధ్యాయ తదితరులు హాజరయ్యారు. సమావేశంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఎల్. ప్రశాంతి మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా ఎన్నో సాంకేతిక పరిజ్ఞానాలు వెలుగు చూశాయని, వీటిలో 5 శాతం కోస్తా తీర ప్రాంతాలకు ఉపయోగపడినా ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. ఆయా పరిజ్ఞానాలను విజయగాథల రూపంలో ప్రచురిస్తే స్ఫూర్తిదాయకంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ విశ్వవిద్యాలయాలకు అందిస్తే పరిజ్ఞానాలను వాటి పనితీరు తెలుసుకునే వీలు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యఅతిథి భారత నూనెగింజల పరిశోధన సంస్థ డాక్టర్ మాథూర్ మాట్లాడుతూ ప్రస్తుత నీటి వినియోగ సామర్థ్యం, పోషకాల వినియోగ సామర్థ్యం, కూలీల లభ్యత కొరవడుతున్న నేపథ్యంలో అవకాశాలను సాంకేతితను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమగ్ర వ్యవసాయం, వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలతో రైతు ఆర్థికంగా బలపడుతారని అభిప్రాయపడ్డారు. డ్రోన్‌లు, సాగునీటితో పంటలకు ఎరువులు సరఫరా చేయడం, రైతులకు మార్కెట్ వ్యవస్థను ఏర్పాటు చేసి అధిక లాభాలను పొందే విధంగా కషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డాక్టర్ వె.వి.జి.కె రావు, డాక్టర్ మండల్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ సి.రమణ, ఎస్వీ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రభాకరరెడ్డి, సీనియర్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయులకు డీఏలు చెల్లించాలి

ప్రజాశక్తి-కోట: విశ్రాంత ఉపాధ్యాయులకు డీఏలు తక్షణమే చెల్లించాలని నెల్లూరు జిల్లా విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి రామిశెట్టి అన్నారు. శుక్రవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో కోట క్రాస్ రోడ్డులోని ఎస్ఆర్ లాడ్జిలో విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020 ఏప్రిల్ తర్వాత పదవీ విరమణ చేసిన ఉద్యోగులందరికీ గ్రాడ్యుటీ రూ.16 లక్షలు చెల్లించాలన్నారు. అలాగే ప్రతినెలా ఒకటో తేదీన పింఛను జమ చేయాలని, డీఏ బకాయిలను తక్షణం చెల్లించాలని.. పెన్షనుదారులకు హెల్త్ కార్డులను అందించాలని తెలిపారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి జిల్లా శాఖ పక్షాన పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నెల్లూరు విశ్రాంత ఉపాధ్యాయల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సీవీఎస్ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో ముగిసిన జాతీయ సదస్సు



ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన కేంద్రం విభాగం, సెంటర్ ఫర్ ఉమెన్ సేఫ్టీ సంయుక్త ఆధ్వర్యంలో 'భారతదేశంలో పరువు హత్యలు- సామాజిక మానసిక కారకాలు' అనే అంశంపై జరుగుతున్న రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారంతో ముగిసింది. కీలకోపన్యాసకులుగా విచ్చేసిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రిమినాలజీ అండ్ ఫోరెన్సిక్ సైన్సెస్(న్యూఢిల్లీ), లోకనాయక్ జయప్రకాష్ నారాయణ, క్రిమినాలజీ చైర్ ప్రొఫెసర్ బ్యూలాశేఖర్ మాట్లాడుతూ సుస్థిరాభివద్ధి లక్ష్యాల సాధనలో లింగ వివక్షత, హానర్ కిల్లింగ్ వంటి అనాగరిక దురాచారాలు అడ్డంకులుగా నిలిచాయని, లోతుగా పాతుకుపోయిన పితస్వామ్య భావజాల మూలాలను సమగ్రమైన కార్యాచరణతో నిర్మూలించవచ్చని అభిప్రాయపడ్డారు. సెమినార్ డైరెక్టర్, మహిళా అధ్యయన కేంద్ర, విభాగ ఇన్‌ఛార్జి హెడ్ డాక్టర్ నీరజ మాట్లాడుతూ పరువు హత్య అనేది మానవ హక్కుల ఉల్లంఘన అని.. ఈ సాంఘిక దురాచారాన్ని రూపుమాపాలంటే సమాజంలో దీనిపై సమగ్ర అవగాహన అవసరం అనే ఉద్దేశంతోనే రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆచార్య శారద, డా.మాధురి పరదేశి, ప్రొఫెసర్ అముదవల్లి, ప్రొఫెసర్ సాయి సుజాత, ప్రొఫెసర్ నిర్మల, విమెన్ సేఫ్టీ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సీతాకుమారి, సెమినార్ కో డైరెక్టర్ ఉమాదేవి, మహిళా అధ్యయన కేంద్ర, విభాగ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాణి టిక్కెట్ల ఆన్‌లైన్ కోటా విడుదల

ప్రజాశక్తి-తిరుమల: శ్రీవాణి టిక్కెట్లకు సంబంధించిన మార్చి, ఏప్రిల్, మే నెలల ఆన్‌లైన్ కోటాను ఫిబ్రవరి 25వ తేదీ శనివారం మధ్యాహ్నం 12 గంటలకు టిటిడి విడుదల చేయనుంది. ఆన్‌లైన్‌లో రోజుకు 500 టిక్కెట్ల చొప్పున భక్తులకు అందుబాటులో ఉంటాయి. భక్తులు ఈ విషయాన్ని గమనించి శ్రీవాణి టికెట్లు బుక్ చేసుకోవాలని కోరుతోంది.

పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పదో తరగతి ఫలితాల్లో వంద ఉత్తీర్ణత సాధించాలని డాలర్స్ గ్రూపు అధినేత డాక్టర్ సి దివాకర్ రెడ్డి సూచించారు. దివాకర్ రెడ్డి కుమార్తె గెహినిరెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని తిరుపతిలోని ఆయన నివాసంలో 5 వేల మంది పదో తరగతి విద్యార్థులకు డాలర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ప్యాడ్లు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ డాలర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో గత రెండు దశాబ్దాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు, క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించేందుకు అవసరమైన స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆయన కుమార్తె గెహినిరెడ్డి, డాలర్స్ గ్రూప్, డాలర్స్ డివైన్ క్లబ్, గెహిని డెవలపర్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి వలసలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరు మండలం తడుకు పంచాయతీలోని చంద్రప్పనాయుడుకండ్రిగ గ్రామానికి చెందిన 20 మంది టీడీపీ నాయకులు శుక్రవారం మంత్రి ఆర్కే రోజా సోదరులు కుమారస్వామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో కండువా కప్పుకున్నారు. నారాయణ, రాజేంద్ర, విజయ్‌తోపాటు సుమారు 20 కుటుంబాలకు చెందిన టీడీపీ నాయకులు చేరారు. కుమారస్వామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివద్ధి, మంత్రి ఆర్కే రోజా చేపడుతున్న అభివద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం ఆనందదాయకమన్నారు. అనంతరం గ్రామస్థులు కుమారస్వామిరెడ్డిని సన్మానించారు.

కూలిన ఓవర్‌హెడ్ ట్యాంక్ పైకప్పు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రమాదాన్ని ముందే పసిగట్టిన గ్రామస్థులు ఓవర్ హెడ్ ట్యాంక్ కూలిపోయే దశకు చేరుకుందని..కూల్చివేసి నూతన ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించాలని అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకొచ్చారు. అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు. శుక్రవారం ఆ ట్యాంకు పైకప్పు కూలి లోపలికి పడిపోయింది. అదే ట్యాంక్ కూలి ఉంటే ప్రమాదం జరిగేది. తిరుపతికి కూత వేటు దూరంలోని శెట్టిపల్లి గ్రామంలో ఈ సంఘటన జరిగింది. అధికారులు శెట్టిపల్లి గ్రామంలోని శిథిలావస్థకు చేరిన ఓవర్ హెడ్ ట్యాంకును పరిశీలించి మరమ్మతులు చేస్తే సరిపోతుందని.. కూల్చి నిర్మించాల్సిన అవసరం లేదని మాటల్లో తేల్చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యం శెట్టిపల్లి గ్రామస్థుల పాలిట శాపంగా మారిన నేపథ్యంలో ఇకనైనా ఓవర్ హెడ్ ట్యాంక్‌ను కూల్చివేసి స్థానికుల నీటి అవసరాల కోసం నూతన ట్యాంకును నిర్మించాలని కోరుతున్నారు. ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ సేతుమాధవ్‌ను వివరణ కోరగా శెట్టిపల్లి గ్రామంలో చాలా రోజులుగా ఓవర్ హెడ్ ట్యాంకు మరమ్మతులకు గురైందని గ్రామస్థులు విన్నవించిన మాట వాస్తవమేనన్నారు. నూతన ట్యాంక్ నిర్మించడానికి ప్రస్తుతం ఉన్న ట్యాంకును పరిశీలించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొత్త ట్యాంకును నిర్మించాల్సి ఉంది. అలా నిర్మించాలన్నా పంచాయతీ పాలకవర్గం స్పందించి తీర్మానం చేసివ్వాలని తెలిపారు.

జనసేన సభ్యత్వం నమోదు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: జన సైనికుల కుటుంబాలకు భరోసా కల్పించేలా, ప్రమాదవశాత్తు గాయపడిన వారిని ఆదుకునేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోట వినుత పిలుపునిచ్చారు. పట్టణంలోని గాంధీ వీధిలో శుక్రవారం జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 10 నుంచి 28వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని, ఇప్పటివరకు సభ్యత్వం తీసుకోని వారు నూతన సభ్యత్వం తీసుకోవాలని, ఇదివరకే చేసుకున్న వారు రెన్యువల్ చేసుకోవాలని ఆమె సూచించారు. రాష్ట్రం తిరిగి అభివద్ధి బాట పట్టాలంటే ఏకైక ప్రత్యామ్నాయం జనసేన పార్టీ అన్నారు. రాఘవయ్య, పుష్ప, పెంచలయ్య, గుర్రప్ప శ్రీనివాసులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి-సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం సాయంత్రం ఎస్సై పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలు సంబంధించిన రికార్డులను , డ్రైవింగ్ లైసెన్స్‌లను పరిశీలించారు. జరిమానాలు విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-ఓజిలి: ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను సూళ్లూరుపేట ఆర్డీవో చంద్రముని శుక్రవారం తనిఖీ చేశారు. మార్చి13వ తేదీన నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లను చేయాలని సూచించారు. తహశీల్దారు, విద్యాశాఖ కార్యాలయాల్లో రెండుచోట్ల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంచినీరు, విద్యుత్తు సౌకర్యాలకు ఆటంకం తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తహశీల్దార్ డి.లాజరస్, ఎంపీడీవో రజినీకాంత్, ఎంఈవో శైలజ, మండల సర్వేయర్ గోపీరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐపీబీ జాతీయ సభలో తాలేటి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 19వ జాతీయ మహాసభల్లో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాలేటి రామచంద్ర పాల్గొన్నారు. వివిధ దేశాల ప్రతినిధులతో కలిసి ఆయన పాల్గొనడం గమనార్హం. ఈ సభలు రాజకీయ ప్రత్యామ్నాయాలే లక్ష్యంగా సాగుతాయని రామచంద్ర తెలిపారు.

ముత్యాలమ్మ ఆలయ పునర్నిర్మాణానికి చర్యలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని తిరుమలనగర్ ముత్యాలమ్మ ఆలయాన్ని పునర్నిర్మించడానికి స్థానికులు సంకల్పించారు. శుక్రవారం తిరుమల నగర్ నివాసితులతో కలిసి బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీదేవి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్మాణంలో గ్రామస్థులందరూ ఏకం కావాలని కోరారు. కార్యక్రమంలో తిరుమలనగర్ నివాసితులు పాల్గొన్నారు.

Before the Deputy Registrar of Chits/Arbitrator: Chittoor
ARC No.60/2020
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Tirupati
Rep by its Manager/Foreman ...Disputant
Vs
Mr. T.Purushotham & Others ...Opponents
Notice to Opponents 1, 2, 4 & 5
1) Tirupati Purushotham S/o T.Siddaiah, a/a 47 Years, W/as Sub-Post Master, Kattakindavenkatapuram, R.C.Puram Mdl., Ctr Dist., (R/o D.No. 19-1941-S9-2013, Postal Colony, Renigunta Road, Tirupati, Ctr Dist.) Now: D.No.10-19-3-1B-R1, Postal Colony, Koramenugunta Road, R.R.Nagar, Varshitha Towers Opposite Street, Tirupati, Ctr Dist.,
2) Banavath Munaswamy Nayak, S/o B.Reddeppa Nayak, a/a 34 Years, W/as Mail Overseer, Post Office, Puttur, Ctr Dist., On deputation M.O.Post Office, S.V.U.Campus, Tirupati, Ctr Dist, (R/o D.No.8-21/A2, Beside Pentacoastal Church, Auto Nagar, Renigunta Road, Tirupati, Ctr Dist.)
4) Palegari Gajalakshmi, W/o A.Reddeppa, a/a 50 Years, W/as Multipurpose Health Assistant (F), Primary Health Centre, Naravaripalli, Chandragiri Mdl., Ctr Dist., (R/o D.No.20-03-135/A1/A, Sivajyothi Nagar, Near Blind School, Tirupati, Ctr Dist.)
5) Athuru Leela Rani, W/o T.Purushotham, a/a 44 Years, D.No.19-1941-S9-2013, Postal Colony, Renigunta Road, Tirupati, Ctr Dist. Now: D.No. 10-19-3-1B-R1, Postal Colony, Koramenugunta Road, R.R.Nagar, Varshitha Towers Opposite Street, Tirupati, Ctr Dist.
Please take notice that the above Dispute is posted to **25.03.2023** for your appearance before the above said Honourable District Registrar/ Arbitrator office, Chittoor at 10.30 A.M either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence, as exparte.
Hg Date: 25.03.2023
K.RAMESH BABU
Advocate, Tirupati. Cell No. 94400 95932

In The Court of The 1st Additional Junior Civil Judge: Tirupati
O.E.P. No.131/2021, O.S.No.954/2019
G.Nagabhushanam ...D.Hr/Plaintiff
V/s
C.Madan Mohan Reddy ..J.Dr/Defendent
ORDER 21 RULE 37 AND 38 C.P.C
NOTICE TO J.Dr
C.Madan Mohan Reddy S/o Not Known, Branch Manager way 2 wealth Stock Broking Ltd., D.No.21-1-136/D, IInd Floor, Tirumala Bypass Road, Maruthi Nagar, Tirupati.
Please take Notice that the O.E.P. NO.131/2021 in O.S.No. 954/2019 is posted to **07.03.2023** against you and the Hon'be Court was pleased to order Notice to you to appear before this Hon'ble Court on **07.03.2023** at 10.30 AM through the Council or in person and file your objection if any, failling which the E.P. will be decided set ex-parte.
Hearing Date: 07.03.2023
By Order of the Court
GUDI VENUGOPAL
Advocate for D.Hr/Plaintiff, Tirupati.
Cell: 9393212108

IN THE COURT OF THE HON'BLE X ADDL., DISTRICT JUDGE, TIRUPATI
Execution Petition No. 50 /2018
Arbitration Case. No. 22 / 2016
Between:
M/s. Shriram Transport Finance Co., Ltd., Tirupati rep., by its G.P.A.Holder P.Rajasekhar .....Decree Holder
And
M. Mani and another ....Judgment Debtors
PROCLAMATION OF SALE NOTICE TO J.Dr U/o XXI, R 66 & 67 C.P.C
To
M. Mani, S/o Nagarathnam,
D.No.3-47/A,
Mitta Street, Tiruchanur,
Tirupati, Tirupati Dist.
Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount in the above Arbitration Case and the above E.P.is posted to your appearance before the above said Hon'ble Court on **15-03-2023 at 10.30 a.m**. either in person or through your counsel. In the event of your failure to appear as afore said the matter will be decided as ex-Parte in your absence.
Hearing Date:15-03-2023
(By Order of the Court)Time:10:30AM.
M.N. Mani, B.A.L., B.L.
Advocate for Petitioner/D. Hr Advocate

Before the Deputy Registrar of Chits/Arbitrator: Chittoor
ARC No.39/2022
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Tirupati
Rep by its Manager/Foreman ...Disputant
Vs
Mr. P.Gurumurthy & Others ...Opponents
Notice to Opponents 1 & 5
1) Pavuluru Gurumurthy,S/o P.Munirathnam Naidu, a/a 44 Years, D.No.18-37-S13-716, Bhavani Nagar, Tirupati, Ctr Dist. (W/as Reporter, Sakshi, Tirupati, Ctr Dist.)
5) Karjala Sandhya W/o P.Gurumurthy a/a 34 Years D.No.18-37-S13-716, Bhavani Nagar, Tirupati, Ctr Dist, (Programme Asst., Dept of Micro-Biology, SPMC, TTD, Tirupati, Ctr Dist.)
Please take notice that the above Dispute is posted to **25.03.2023** for your appearance before the above said Honourable District Registrar/Arbitrator office, Chittoor at 10.30 A.M either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence, as exparte.
Hg Date: 25.03.2023
K.RAMESH BABU
Advocate, Tirupati. Cell No. 94400 95932

Before the Deputy Registrar of Chits/Arbitrator: Chittoor
ARC No.36/2022
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Tirupati
Rep by its Manager/Foreman ...Disputant
Vs
Mrs. P.Vanidevi & Others ...Opponents
Notice to Opponents 1 & 2
1) Pakala Vani Devi, W/o C.S.Harish, a/a 37 Years, D.No.19-3-2G, Srinivasapuram, Renigunta Road, Tirupati, Ctr Dist.,
2) Chembedu Subramanyam Harish S/o C.Subramanyam a/a 39 years, D.No. 19-3-2G, Srinivasapuram, Renigunta Road, Tirupati, Ctr Dist.
Please take notice that the above Dispute is posted to **25.03.2023** for your appearance before the above said Honourable District Registrar/Arbitrator office, Chittoor at 10.30 A.M either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence, as exparte.
Hg Date: 25.03.2023
K.RAMESH BABU
Advocate, Tirupati. Cell No. 94400 95932

Before the Deputy Registrar of Chits/Arbitrator: Chittoor
ARC No.5/2021
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Tirupati
Rep by its Manager/Foreman ...Disputant
Vs
Mrs. B.Pallavi & Others ...Opponents
Notice to Opponents 1, 2 & 4
1) Bachala Pallavi, W/o R.Krishna Kumar, a/a 36 Years, Flat No.112, C.P.R.Hill Ridge Apartment, Madhuranagar, TML Bye pass Road, Tirupati, Ctr Dist. (Prop: Padmavathi foods (Hangout), D.No.23-8-163/3, New Balaji Colony, Tirupati, Ctr Dist.)
2) Raghavan Krishna Kumar, S/o K.R.Raghavan, a/a 34 Years, Flat No.112, C.P.R.Hill Ridge Apartment, Madhuranagar, TML Bye pass Road, Tirupati, Ctr Dist. (Prop: The Hang Out, Bhavaninagar Circle, Near Municipal Office, Tirupati, Ctr Dist.)
4) Kesamchetty Nagabhushanam Sridhar Roy, S/o K.Nagabhushanam, a/a 45 Years, D.No.14-171, R.B.Centre, Tirumala, Ctr Dist.,
Please take notice that the above Dispute is posted to **25.03.2023** for your appearance before the above said Honourable District Registrar/ Arbitrator office, Chittoor at 10.30 A.M either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence, as exparte.
Hg Date: 25.03.2023
K.RAMESH BABU
Advocate, Tirupati. Cell No. 94400 95932